పురుషోత్తపురంలో స్వచ్ఛత హీ సేవా

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.అవంతి తెలిపారు. పురుషోత్తపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీవీఎంసీ జోన్-8 పారిశుధ్య కార్మికులు సుమారు 400 మందికి ప్రముఖ వైద్య నిపుణులచే ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అవంతి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనను కో ఆర్డినేటర్‌గా నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది, జీవీఎంసీ అధికారులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యూసీడీలో అవినీతికి భాగస్వామ్యం ఉన్న మేయర్ రాజీనామా చేయాలి

కూటమి సభ్యులు డిమాండ్‌తో సభ నేటికి వాయిదా
వీధి దీపాల నిర్వహణపై సభ్యులు ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 9 నెలల విరామం తర్వాత మంగళవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చిస్తారని ఆశపడిన గ్రేటర్ ప్రజలకు నిరాశ ఎదురయింది. కొంతమంది ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి దుమ్మా కొట్టారు. అజెండా అంశాలు చర్చకు రాకుండానే వాదనలు, అరుపులు, నినాదాలతో సభ బుధవారానికి వాయిదా పడింది. జీరో అవర్‌లో 98 వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలపై సభ్యులు ప్రశ్నించేందుకు ప్రయత్నం చేయగా అవకాశం దక్కలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు మధ్య వాదనలకే సమయం సరిపోయింది. ప్రభుత్వాల పనితీరుపై ఒకరినొకరు విమర్శించుకునేందుకే ప్రయత్నం చేశారు తప్ప విశాఖ నగర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ కనబరచలేదని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

జీవీఎంసీలో యూసీడీ విభాగంలో అక్రమ వసూళ్లు, అవకతవకలపై కౌన్సిల్లో వాడివేడిగా చర్చ జరిగింది. మహిళ పొదుపు సంఘాల ద్వారా అక్రమ వసూలు చేసిన డీఎంసీ వి.నాగరాజుపై చర్యలు తీసుకోవాలని దాదాపు 5 కోట్లు అవినీతి అక్రమాలలో మేయర్‌కు వాటా ఉందని టీడీపీ, జనసేన కార్పొరేటర్లు పెద్ద ఎత్తున మేయర్ పోడియం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. సాక్షాత్తు వైసీపీ కార్యాలయం నుండి రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మికి గత ఏడాది సెప్టెంబర్ 11న ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ జరపాలని జీవీఎంసీకి వచ్చిన లేఖను తొక్కి పెట్టి ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులతో మేయర్ కూడా చేతులు కలిపి 10 లక్షలు ముడుపులు తీసుకున్నారని టిడిపి సభ్యుడు రాపర్తి చిన్న ఆరోపిస్తూ కౌన్సిల్లో పెద్ద ఎత్తున నిలదీశారు. అందుకు మేయర్ వెంటనే రాజీనామా చేయాలని దీనిపై సమగ్ర విచారణ జరపాలని కూటమి కార్పొరేటర్లు అంతా పట్టుబట్టడంతో సభ తొలుత పది నిమిషాలు వాయిదా పడింది. మళ్లీ ప్రారంభమైన సభ అదే నినాదంతో మేయర్ పోడియం వద్ద కూటమి సభ్యులంతా బయట నుంచి మేయర్ రాజీనామా కోరుతూ నినాదాలు చేశారు. మళ్లీ మేయర్ సభను భోజన విరామానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం రెండున్నర గంటల తర్వాత మళ్లీ ప్రారంభమైన సభ యధావిధిగా అదే నినాదాలతో దద్దరిల్లిపోయింది. దీంతో సభను అర్ధాంతరంగా మేయర్ రేపటికి వాయిదా వేసి వెళ్ళిపోయారు. 78 అంశాలతో కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం మేయర్ హరి వెంకట కుమారి అధ్యక్షతన ప్రారంభం అయింది. తొలుత సంతాప తీర్మానం చేయగా, తర్వాత ప్రజా సమస్యలపై జీరో అవర్‌ను ఇవ్వాలని సభ్యులంతా ప్రతిపాదించడంతో నగరంలో వివిధ సమస్యలపై పలువురు సభ్యులు గలమెత్తారు. వీధి దీపాలపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ నగరం అంధకారంలో నిండిపోయిందని, విశాఖ కీర్తిని పాడు చేసేలా వీధి దీపాల నిర్వహణ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వీధి కుక్కల దాడుల నుండి ప్రజలను రక్షించాలని కోరారు. దీనిపై కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ వీధి దీపాల నిర్వహణ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత కంపెనీకి అప్పజెప్పామని ఇప్పుడు పేపర్‌పై నోటీసులు ద్వారా చూపిస్తామని తెలియజేశారు. అలాగే యూసీడీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ సభ్యులకు తెలియజేశారు. చెత్త పన్ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంలో భాగంగా జీవీఎంసీలో వెంటనే ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని పలువురు సభ్యులు సభలో లేవనెత్తారు. ఆస్తి పన్ను పెంపును విరమించుకోవాలని వామపక్షాల సభ్యులు డిమాండ్ చేశారు.

దళిత వైద్యుడిపై దాడి చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి
వైసీపీ కార్పొరేటర్లు నిరసన

కాకినాడ రంగరాయ కళాశాలలో దళిత వైద్యుడిపై దాడి చేసిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కౌన్సిల్ ప్రారంభంలోనే వైసీపీ కార్పొరేటర్లు ప్లే కార్డులతో మేయర్ పోడియం వద్ద నిరసన తెలియజేశారు. దీంతో జనసేన ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంతలక్ష్మి పెద్ద ఎత్తున వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుడ్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును పక్కన పెట్టుకున్న ఆ పార్టీ అధినేత జగన్ లాంటి సంస్కృతి తమకు లేదని, జీవీఎంసీ పరిధిలో లేని విషయంపై వైసీపీ దళితులపై ఎనలేని ప్రేమ చూపిస్తూ నిరసన తెలియజేయడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. దీంతో కొంతసేపు ఇరుపక్షాల మధ్య దళితులపై దాడులపై వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ ముఖ్యమంత్రిని, డిప్యూటీ సీఎంను అఖిలపక్ష కమిటీ కలిసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేయాలని కోరుతూ సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు ఏజే స్టాలిన్, బి.గంగారావు కౌన్సిల్ ప్రారంభంలోనే మేయర్ పోడియం వద్ద ప్లే కార్డులతో నినాదాలు చేశారు. కౌన్సిల్ అజెండాలో ఈ అంశాన్ని చేర్చి తీర్మానం చేసి విశాఖ ఉక్కు పరిరక్షణకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని తద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ ఆపాలని సభ్యులు డిమాండ్ చేశారు.

సీతారాం ఏచూరికి గ్రేటర్ కౌన్సిల్ ఘన నివాళి

కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం తీవ్ర బాధాకరమని గ్రేటర్ కౌన్సిల్లో ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించి కొనియాడారు.

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం మేయర్ హరి వెంకట కుమారి అధ్యక్షతన మంగళవారం ఉదయం ప్రారంభమైంది. సీతారాం ఏచూరికి నివాళులర్పించేందుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏజే స్టాలిన్, సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.గంగారావు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, జనసేన ఫ్లోర్ లీడర్ బీసెట్టి వసంతలక్ష్మి, బీజేపీ ఫ్లోర్ లీడర్ గుంకల కవిత, ఎమ్మెల్సీ కె.రవిబాబు, వైసీపీ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ, బీజేపీ శాసనసభ పక్ష నేత పి.విష్ణుకుమార్ రాజులు సీతారాం ఏచూరిని కొనియాడుతూ నివాళులర్పించారు.

డిసెంబర్‌లో ఇస్కఫ్ జానపద కళా ఉత్సవాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో డిసెంబర్లో జానపద కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఇస్కఫ్ అధ్యక్షులు సుకుమారన్ తెలిపారు. ఉత్సవాల సన్నాహక సమావేశం మంగళవారం జగదాంబ సమీపంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర జానపద కళారూపాలు నిర్వహిస్తామన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఉన్న జానపద కళాకారులను ఆహ్వానించి పెద్ద ఎత్తున పండగ వాతావరణం ఉత్సవాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా ఈ కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ,ఈసారి జానపద కళా ఉత్సవం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కోశాధికారి సత్యాంజనేయులు, జానపద కళారూపాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కృష్ణబాబు, జానపద కళాకారుల ఉపాధ్యక్షులు లక్ష్మీ గణపతి, అరసం విశాఖ అధ్యక్షులు ఉప్పల అప్పలరాజు, అప్పారావు, కాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌ఏ సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కు కార్మికులకు హెచ్‌ఆర్‌ఏ, ఎల్టిసి, ఎల్ఎల్టిసి, ఎల్టిఏతో పాటుగా ఇతర అలవెన్స్‌లను వాయిదా వేస్తూ ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని ఇంటక్ యూనియన్ ఆధ్వర్యంలో ఈడి వర్క్స్ బిల్డింగ్ వద్ద నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ నూతన వేతనాలు అమలు కాక, సకాలంలో జీతాలు అందక కార్మికులు ఇబ్బంది పడుతుంటే హెచ్‌ఆర్‌ఏ, ఎల్టిసి, ఎల్ఎల్టిసి, ఎల్టిఏ వాయిదా వేస్తూ సర్క్యులర్ ఇవ్వడం అన్యాయమని, కార్మికులు ఎంతో సహనంతో వున్నా వారిని రెచ్చగొట్టేవిధంగా యాజమాన్యం చర్యలున్నాయని అన్నారు. అనంతరం ఉక్కు ఈడి వర్క్స్ శ్రీధర్‌ని కలిసి వినతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ నాయకులు కారు రమణ, రమణమూర్తి, ఎస్‌ఏ నాయుడు, సుబ్బయ్య, కొమ్ము ప్రసాద్, మింది దేముడు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఉక్కు నగరంలోని సీ భవన్‌లో ఈనెల 10వ తేదీన జరిగే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలిపింది. మంగళవారం ఉక్కు నగరంలో బతుకమ్మ వేడుకలకు సంబంధించిన బ్రోచర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు ఎన్.వీరేశం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.కుమార స్వామి, జి.ఆనంద్, ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, ఎం.కె.వి.ఆర్.మోహన్‌రావు, ఎన్.నర్సింగరావు, సి.హెచ్.రవి కుమార్, భిక్షం, ఎం.వేణు గోపాల్, జి.పరమేష్ పాల్గొన్నారు.

కూటమి వంద రోజుల పాలన భేష్

విశాలాంధ్ర-సాగర్ నగర్: జీవీఎంసీ 8వ వార్డులో 86వ సచివాలయ ప్రాంతంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు చెట్టుపల్లి గోపి, జిల్లా కార్యదర్శి బోడెపూడి దొరబాబు, జిల్లా మహిళా ప్రతినిధి శతపతి మందాదేవి, బొడ్డు శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రజలు వార్డులోని నీటి ఎద్దడి, వీధిలైట్ల సమస్యలను నేతలకు చెప్పారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు ఒమ్మి బాబురావు, యువత నాయకుడు బెల్లాన శ్రీనివాసరావు, శెట్టిపల్లి సన్యాసిరావు, దబ్బాడ వెంకటరమణ, వట్టికుంట శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు జనసేన, టీడీపీ, బీజేపీ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు, పిలకవానిపాలెం జంక్షన్, అన్నపూర్ణానగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.గణబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఉమ్మడి కూటమి ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, జనసేన నాయకురాలు, అంగప్రశాంతి, మాజీ కార్పొరేటర్ సీరం ఉమమహేశ్వరి, పోతాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: జీవీఎంసీ జోన్-1లోని 4వ వార్డ్ కాపులుప్పాడ సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 100 రోజులలో ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, జోనల్ కమీషనర్ ప్రేమ ప్రసన్న వాణి, తహశీల్దార్ పి.రామారావు, కూటమి నేతలు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కులో ప్రమాదం : సీనియర్ మేనేజర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారంలోని ఎస్.ఎం ఎస్-1 విభాగంలోని ఎల్.పి బేలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సీనియర్ మేనేజర్ సి. హెచ్ మల్లేశ్వరరావు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే.... మంగళవారం ఉదయం ఏ షిఫ్ట్ లో మల్లేశ్వరరావు విధినిర్వహణలో ఉండగా 12 .30 గంటలకు ఎల్.పి బే ఏరియాలో ల్యా డి ల్ బరస్ట్ కావడంతో ద్రవం ఉక్కు మల్లేశ్వరరావు ఒంటిపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన మల్లేశ్వరరావును వెంటనే అధికారులు ఉక్కు జనరల్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో ఎన్ఎస్ఎస్ డే

విశాలాంధ్ర - ఆనందపురం: నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా 80 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో వ్యర్థాలు, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో డా. ఎస్.శంభు ప్రసాద్, ప్రిన్సిపాల్ డా . పి.ఎస్.రాజు, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్, పిఓ హరగోపాల్, డిల్లేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు(పీడీలు) పాల్గొన్నారు.

సంప్రోక్షణ శాంతి హోమంలో గంటా

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆలయంలో చేపట్టిన సంప్రోక్షణ శాంతి హోమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సంప్రోక్షణ (శుద్ధి) కార్యక్రమాన్ని అర్చక స్వాములు దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. దురదృష్టం కొలది గత పాలకుల తప్పిదాలు వాటి పాప పరిహారం నిమిత్తం దేవస్థానంలో సంప్రోక్షణ కార్యక్రమం చేయడం చాలా బాధపడాల్సిన విషయమన్నారు. ఒక్క సింహాచలంలో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలలో ఈ సంప్రోక్షణ శాంతి హోమం నిర్వహించి జరిగిన అపచారాలను మన్నించమని భగవంతున్ని కోరడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రివర్స్ టెండర్ అనే మాయతో దేవాలయాలను పూర్తిగా భ్రష్టు పట్టించిందని విమర్శించారు. సింహాచలంలో 1000 కిలోల నెయ్యి సీజ్ చేసి టెస్టులకు పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, ఏఈఓ ఎన్.ఆనంద్ కుమార్, ఈఈ శ్రీనివాసరాజు, డీఈలు రాంబాబు, హరిరాజు తదితరులు పాల్గొన్నారు.

శిరిడి సాయి ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - తగరపువలస: స్థానిక చిట్టివలస సీఐటీయూ ఆఫీసు వద్ద శ్రీ శిరిడి సాయి ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆటో కార్మికులకు కనీస హక్కులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కార్మికులకు పని భద్రత, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా భీమిలి ట్రాఫిక్ ఎస్ఐ చిరంజీవిరావు హాజరై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. సమావేశంలో సిఐటియు జోన్ కమిటీ నాయకులు ఎస్.అప్పలనాయుడు, శ్రీ శిరిడి సాయి ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షుల నీలాతి రాము, అధ్యక్షులు పల్ల పెంట రాజు, జనరల్ సెక్రటరీ పల్లా రమణ, వైస్ ప్రెసిడెంట్ నమ్మి నాయుడు, జాయింట్ సెక్రటరీ మహేష్, కోశాధికారి నమ్మి శ్రీనివాసరావు, జోగా వెంకట్రావు, దువ్వ రామకృష్ణ, దువ్వ శ్రీను మూర్తి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం
5వ వార్డు జనసేన అధ్యక్షులు దేవర శివ

విశాలాంధ్ర - మధురవాడ: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని 5వ వార్డు జనసేన అధ్యక్షులు దేవర శివ అన్నారు. 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పర్యవేక్షణలో దేవర శివ అధ్యక్షతన మంగళవారం 5వ వార్డు పరిధి పిపి-2 కాలనీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వంద రోజులపాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని రానున్న కాలంలో ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేస్తారని అన్నారు. చంద్రబాబునాయుడు విజన్, పవన్ కల్యాణ్ నిబద్ధతతో రాష్ట్రం ఈ ఐదేళ్ల కాలంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అప్పారావు, బత్తిన శివ, సన్ని, వెంకటరమణ, శ్యాం, సూర్యకుమారి, సంధ్య, టీడీపీ నాయకులు రమణమ్మ, ప్రసన్న, శైలజ, సౌజన్య, నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, సచివాలయ సిబ్బంది సుప్రియ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దళితులను అవమానించడమే కూటమి వంద రోజులు గిఫ్ట్...!

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: అంబేద్కర్ ఫ్లెక్సీని చించేసిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుని, డాక్టర్ ఉమా మహేశ్వరరావుని కులం పేరుతో దూషించి, ఆయనపై దాడి చేసిన జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ(ఏఎంఎస్) దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) భీమ్ సేన వార్, కెవిపిఎస్, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం వివిధ దళిత సంఘాలు ఎల్ఐసి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వైఖరి ప్రజల మధ్య కుల మత ఘర్షణలు సృష్టించేలా ఉన్నాయని, ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యని అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రంగరాయ మెడికల్ కాలేజీ వైస్ చైర్మన్ దళితుడైన డాక్టరు ఉమామహేశ్వరరావుని నోటికి వచ్చినట్టు దూషించి దాడి చేశారన్నారు. ఎమ్మెల్యే దురాహంకార వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కూటమి నాయకులు వెంటనే స్పందించాలన్నారు. కాకినాడ ఎస్పీ, కలెక్టర్ కేసు నమోదు చేసి అరెస్టు చేయకుండా రాజీ కుదర్చడం సిగ్గుచేటని, ఎస్పీని, కలెక్టర్‌ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై స్పందించక పోవడం దారుణం అన్నారు. దళిత మహిళ అయిన హోం మంత్రి అనిత వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎస్ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణ్ రావు, పి.గౌతమ్, సత్యనారాయణ, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్, ఎస్.రాజులు, వివిధ సంఘాల నేతలు పాకా సత్యనారాయణ, కస్తూరి వెంకటరావు, ఎస్.సుధాకర్, కే.చిన్నా రావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్సార్ వేమన ఈశ్వరరావు, మాటూరి శ్రీనివాసరావు, డాక్టర్ కె.గణపతి, తాడి కాంతారావు, సురేష్ కుమార్, చిరంజీవి, టి.రాజు, సుబ్బన్న పాల్గొన్నారు.

శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి స్థలం కబ్జాపై ఫిర్యాదు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం అయినాడ గ్రామంలో రాజ్యలక్ష్మి అమ్మవారి స్థలం కబ్జాకు గురైందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ గ్రామంలో రాజ్యలక్ష్మి అమ్మవారి స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి విడిపించాలని వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబరు 3/2లో సుమారు 7 ఎకరాల 32 సెంట్లు స్థలాన్ని అదే గ్రామానికి చెందిన దువ్వ వెంకటప్పుడు ఊరఫ్ రమణ అనే వ్యక్తి అక్రమ నిర్మాణాలు ద్వారా కబ్జా చేసి అందులో కొంత భాగాన్ని సుమారు 30 సెంట్లు దుర్గా సతీష్ కుమార్ అనే వ్యక్తికి గుట్టు చప్పుడు కాకుండా అమ్మేశాడని తెలియజేశారు. ఇది తెలిసిన గ్రామ ప్రజలు నిలదీయగా దుర్గా సతీష్ కుమార్ హైకోర్టులో కేసు వేయగా పూర్వాపరాలు పరిశీలించిన హైకోర్టు వారు ఆ భూమి అమ్మవారి పేరున సెటిల్మెంటరీ రిజిస్ట్రేషన్, అడంగల్ పహాని, ఇతర ఆధారాలను పరిశీలించి కేసు కొట్టేశారన్నారు. గ్రామంలో గ్రామ అవసరాలకు, అమ్మవారి పండగలకు ఆ స్థలాన్ని గ్రామస్తులు ఉపయోగించేవారని, గ్రామ అవసరాల కొరకు ఇటువంటి ప్రభుత్వ భూములు లేనందున రాజ్యలక్ష్మి అమ్మవారి స్థలంలో ప్రభుత్వ భవనాలను గ్రామస్తులు అందరు తీర్మానంతో నిర్మించడం జరిగిందని, అమ్మవారి భూమికి చస్తిగా వ్యవహరించిన మామిడి వారి వంశస్థులు మామిడి శివరామకృష్ణ క్రమం తప్పకుండా శిస్తు కట్టేవారని, ప్రస్తుతం చస్తిగా వ్యవహరిస్తున్న దువ్వ వెంకటప్పుడు ఊరఫ్ రమణ గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు పెట్టేశారన్నారు. సమస్య పరిష్కరించాలని వినతిలో కోరారు.

కంచరపాలెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: కంచరపాలెం ఇందిరానగర్ ఎదురుగా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా, ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఊర్వశి జంక్షన్ వైపు నుండి తాటి చెట్ల పాలెం వైపు A.P40D.k.9061 నెంబర్ గల బండిపై ముగ్గురు యువకులు అతివేగంతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు అనుమానం వ్యక్తపరిచారు. అయితే మృతి చెందిన యువకుల్లో ఒక యువకుడి గుండె భాగం బయటికి వచ్చేసింది. మరో యువకుడు తలపగిలి మృతి చెందాడు. ఒకే బండిపై అతివేగంతో వెళ్తున్న ముగ్గురు యువకుల్లో ఒక యువకుడు తీవ్ర గాయాల పాలై రోడ్డుపై పడి ఉండడంతో వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో క్షణాల్లో అంబులెన్సర్ చేరుకుని ఆ యువకుడికి ప్రథమ చికిత్స చేపట్టింది. ఇదిలా ఉండగా రేస్ బండిపై వస్తున్న యువకుల వాహనాన్ని ఏదైనా వాహనం ఢీకొట్టిందా? లేదా యువకులే అతివేగంతో వచ్చి డివైడర్‌ను ఢీకొట్టారా ? అన్నది ప్రశ్నార్థంగా మిగిలింది. అంతేకాకుండా యువకులు మృతి చెంది ఉన్న స్థలానికి వీరి వాహనం సుమారు అర కిలోమీటర్ దూరంలో డివైడర్‌ను ఢీకొని పడి ఉంది. వాహనానికి ఎటువంటి నష్టం జరగకపోవడం గమనార్హం. ఆ వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు లో ఇద్దరు మృతిచెందగా ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఈ రోడ్డు ప్రమాదం ఓ పెద్ద చర్చనీయాంశంగా మారింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఉంది. ఈ ముగ్గురి యువకులు కంచరపాలెం సమీపాన గల కప్పరాడకు చెందిన వారిని తెలిసింది.

27 నుంచి మీ షోలో మెగా బ్లాక్ బాస్టర్ సేల్

విశాలాంధ్ర/ విశాఖపట్నం: మీషో యొక్క వార్షిక "మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్" సెప్టెంబర్ 27న ప్రారంభమవుతుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సేల్ లో 5 నిమిషాలలోపు ప్రాసెస్ చేయబడిన తక్షణ రీఫండ్‌లను పరిచయం చేస్తుందన్నారు. ఈ పండుగ సీజన్‌లో భారతదేశం అంతటా వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి ఈ ఫెస్టివ్ సేల్ రూపొందించబడిందన్నారు. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో పండుగ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన ధరకు దేశవ్యాప్తంగా దుకాణదారులకు సౌకర్యవంతంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.మీషో బిజినెస్ జనరల్ మేనేజర్ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ, "సెప్టెంబర్ 27న ప్రారంభమయ్యే మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ మిలియన్ల మంది భారతీయుల పండుగ షాపింగ్ ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. మీషో బ్యాలెన్స్ మరియు డోర్‌స్టెప్ ఎక్స్ఛేంజ్ వంటి యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్‌లను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఈ మెరుగుదలలు షాపింగ్ ప్రయాణాన్ని సరళీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి రూపొందించబడ్డాయన్నారు. ఆన్‌లైన్ షాపింగ్‌ను ప్రతి ఒక్కరికీ సున్నితమైన అనుభవంగా మారుస్తుందన్నారు. ఈ ఫీచర్‌లు మా కస్టమర్‌ల కోసం తీసుకువచ్చే సానుకూల మార్పుల కోసం మేము ఎదురుచూస్తున్నాము కొనసాగుతున్న ఆవిష్కరణలకు కట్టుబడి ఉంటామన్నారు.

న్యూ న్యూ యు' క్యాంపెయిన్‌ని మొదలుపెట్టిన మ్యాక్స్ ఫ్యాషన్

విశాలాంధ్ర - విశాఖపట్నం: దుబాయ్‌కు చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ యొక్క ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు 'న్యూ న్యూ యు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపెట్టిందని మ్యాక్స్ ఫ్యాషన్ మార్కెటింగ్ హెడ్ పల్లివి పాండే, రీజనల్ హెడ్ సుమిత్ చందనా తెలిపారు. ప్రఖ్యాత నటి, స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైందన్నారు. వర్క్ వేర్, క్యాజువల్ అవుట్‌ఫిట్‌లు, ఫ్యూజన్ ఫెస్టివ్ వేర్ లేదా హై-గ్లామ్ అకేషన్ వేర్) కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశామన్నారు. ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్ కు అద్భుతంగా నప్పే స్టైల్ ని హైలెట్ చేసామని, ఈ స్టైలిష్ కలెక్షన్ ను వినియోగదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ మరియు స్టైల్ ఐకాన్ కోసం కల్కి కేక్లాతో తీసుకున్నామన్నారు.

ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ రుణమేళా: నెలకి 1% వడ్డీ

విశాలాంధ్ర/విశాఖపట్నం: ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ అనేది భారతదేశంలో అగ్ర నాన్ బ్యాంకింగ్ ఫినాన్స్ సంస్థ. అది బుధవారం అనగా సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 30, 2024 గోల్డ్ లోన్ మేలాని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రకటించనుంది. ఈ వ్యవధిలో వినియోగదారులకు బంగారు రుణాలను నెలకి 1% వడ్డీ రేటుని సున్నా ప్రోసెసింగ్ చార్జ్‌తో బంగారు రుణాలను పొందే అవకాశం ఉంది. ఈ బంగారు రుణం మేలా ద్వారా, ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ ఆర్థిక సహాయం కావాలి అనుకునే వారికి తక్కువ ధరలకు బంగారు రుణాలను అందిస్తూ మన్నికైనా క్రెడిట్‌ని అందించాలానే గమ్యంతో కొనసాగుతుంది. భరత దేశం అంతటా ఉన్న శాఖలతో, ఎలాంటి ఇబ్బంది లేని అనుభవాన్ని అందిస్తుంది. ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్, రుణ అభ్యర్థనలను సమర్థవంతంగా ప్రాసెస్ చేయడానికి, సేవలందించడానికి ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సిద్ధంగా ఉందని ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ బంగారు రుణాల అధిపతి మిస్టర్ సౌరభ్ కుమార్ అన్నారు.

ఇంటెలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్, ఎక్స్ షోరూం ధరలను ప్రకటించిన జెఎస్డబ్ల్యు ఎం జి మోటార్స్

విశాలాంధ్ర /విశాఖపట్నం : జె ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఎంజి విండ్సర్ ధరలను 13,49,800 (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రకటించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశపు 1వ ఇంటెలిజెంట్ సి యు వి సెడాన్ సౌలభ్యాన్ని ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్-క్లాస్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా మిస్టర్ సతీందర్ సింగ్ బజ్వా, (చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జెఎస్డబ్ల్యు ఎం జి మోటార్ ఇండియా) మాట్లాడుతూ ఎంజి విండర్స్ దాని ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మరియు ధర ద్వారా ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల జీవనశైలికి మారేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఇది ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయడానికి మరింత మంది వినియోగదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు మారడాన్ని వేగవంతం చేస్తుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదన్నారు. సెంటర్ కన్సోల్‌లోని భారీ 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్‌ప్లే స్మార్ట్ కనెక్టివిటీ ఫీచర్‌లు మరియు లీనమయ్యే వినోదాన్ని అందిస్తుందన్నారు.

ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లను డైసన్ పరిచయం

విశాలాంధ్ర - విశాఖపట్నం: నేడు, డైసన్ తన మొదటి అధిక-విశ్వసనీయత, ఆడియో-ఓన్లీ హెడ్‌ఫోన్‌లను ఆవిష్కరించింది: భారతదేశంలో డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు. భారతదేశం యొక్క డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్స్ అంబాసిడర్, మ్యూజిక్ ఐకాన్ బాద్‌షాతో పాటు చీఫ్ ఇంజనీర్ జేక్ డైసన్ న్యూ ఢిల్లీలో నిర్వహించిన విడుదల కార్యక్రమంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్పత్తిని పరిచయం చేశారు. అదనంగా, వారు రాబోయే ఓటీటీ షో 'ఆన్ ట్రాక్ టు స్టార్‌డమ్' ట్రైలర్‌ను ప్రదర్శించారు. ఇది సంగీతాన్ని రూపొందించడంలో బాద్‌షా సృజనాత్మక ప్రక్రియను వీక్షకులకు తెలియజేస్తుంది. డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు బెస్ట్-ఇన్-క్లాస్ నాయిస్ క్యాన్సిలేషన్‌ను అందిస్తాయి మరియు 55 గంటల వరకు లీనమయ్యే శ్రవణాన్ని అందిస్తాయనీ జేక్ డైసన్, చీఫ్ ఇంజనీర్ అన్నారు.

మహిళా రైతుల ప్రాధాన్యతకి కోర్టేవా అగ్రిసైన్స్ బోల్డ్ న్యూ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విశాఖపట్నం: అంతర్జాతీయ వ్యవసాయ సంస్థ కోర్టెవా అగ్రిసైన్స్ భారతదేశంలో అగ్రి వేల్యూ చెయిన్ లో 2030 నాటికి రెండు మిలియన్ వుమెన్ (మహిళలకు) మద్దతు ఇవ్వడానికి సమగ్రమైన ప్రోగ్రాను ప్రారంభిస్తోంది. లక్ష్యభరితమైన మద్దతు, సాధనాలు మరియు వ్యవస్థలను కేటాయించడం ద్వారా, కోర్టెవా మహిళలను రైతులు, పరిశోధకులు మరియు ఔత్సాహికులుగా ప్రారంభించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ వనరులను సమానంగా పొందడం మరియు నిర్ణయాలు చేసే బాధ్యతలను ప్రోత్సహిస్తుంది, ఉత్పాదకతను మెరుగుపరిచే టెక్నిక్స్ ను మెరుగుపరుస్తుంది కోర్టెవా అగ్రిసైన్స్ ప్రతినిధి సుబ్రొటో గీడ్ వివరాలు వెల్లడించారు.

జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన లావణ్య

విశాలాంధ్ర - మల్కాపురం: జీవీఎంసి కమీషనర్ సంపత్ కుమార్‌ను మంగళవారం 58 వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గులిగిందల లావణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ములగాడ గ్రామం మరియు పోర్ట్ రోడ్డు మధ్య ఉన్న సుమారు 200 మీటర్లు పాడైపోయిన రోడ్డు మరమ్మత్తులు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డులో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు ఇటీవల విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో అమోఘమైన సేవలందించడంతో మంగళవారం మరిడీ మాంబ సచివాలయంలో వార్డులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆర్థిక సహాయంతో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చేతులు మీదుగా సన్మానించారు. పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని వన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. ఏడుకొండలు, ఏ.పీ.డీ చిరంజీవి, వార్డు తెదేపా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి. శ్రీలక్ష్మి, డేవిడ్ యాదవ్, దేవన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా దినోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఇ. ఫ్లోరా తెలియజేసారు. ఈ అవగాహన సదస్సులొ ఎన్ఎస్ఎస్ క్యాలెండర్ గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల కరస్పండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ చదువుతో పాటు ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాముఖ్యతను, సమాజంలో సేవ యొక్క ప్రాదాన్యతను వివరించారు. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కలశాల సీనియర్ జువాలజీ అధ్యాపకులు సిహెచ్.రామకృష్ణ ముఖ్య అతిదిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ లోగో, రంగుల ప్రాధాన్యత సమాజంలో విద్యార్థుల యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యమని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ప్రోగ్రాం ఆఫిసర్లు జి.మంజుల, డి.ఎస్.ప్రదీప్, ఎన్. సంధ్యా రాణి పర్యవేక్షించారు.

భారతీయ జన ఔషధీ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి జంక్షన్‌లో గల పెందుర్తి ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రంను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ప్రారంభించారు. అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార మాసోత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని గర్భవతులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి గర్భిణీలకు సామూహిక సీమంతం చేయించి పౌష్టికాహారాల కిట్లను అందజేసారు. కార్యక్రమంలో జీవీఎంసీ 96వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేగి పరమేశ్వర రావు, జనసేన పార్టీ అధ్యక్షులు దాడి సంతోష్, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ గొర్లె రాము నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు రెడ్డి నారాయణరావు , మండల పార్టీ అధ్యక్షులు కోరుపోలు రామ నాయుడు పాల్గొన్నారు.

వీరికి ప్రజా సమస్యలు పట్టవా...?

సమావేశానికి హాజరుకాని పలువురు కూటమి ఎంపీ, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 9 నెలల తర్వాత జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశానికి ప్రజలతో ఎన్నుకోబడిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల పరిష్కార వేదికైనా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రజల సేవ కోసం ఎన్నికైన వారు ప్రజల సమస్యల పరిష్కార వేదిక సమావేశాలకు పాల్గొనడంపై వారి చిత్తశుద్ధి ఎంతో తెలుస్తుందని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. కేవలం అధికార టీడీపీ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు ఇటీవలే పూర్తయింది. ఈసారి కౌన్సిల్ సమావేశానికి వైసీపీ నుండి ఎమ్మెల్సీలు, ఎంపీ పూర్తిస్థాయిలో సభ్యులంతా హాజరయ్యారు. టీడీపీ నుండి గెలుపొందిన విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జనసేన పార్టీ నుండి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికైనప్పటికి మొదటి సమావేశానికి హాజరు కాకపోవడం, కూటమి ప్రభుత్వంలో ఉన్న వారే సమావేశానికి హాజరు కాకపోతే, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే ప్రజల సమస్యల పరిష్కారం కోసం గొంతు విప్పకపోతే వారు గెలుపొందడం ఎందుకని ఓట్లేసిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 9 నెలల విరామం తర్వాత గ్రేటర్ విశాఖలో దాదాపు పాతిక లక్షల జనాభా కలిగిన నగర పాలన లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక చిన్న రాష్ట్ర అసెంబ్లీ మాదిరిగా ఉండే కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకపోవడంపై ప్రజాసేవపై వారికుండే శ్రద్ధ ఏంటో అర్థం అవుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి వైసిపి నుండి రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీలు కే.రవిబాబు, వరుదు కళ్యాణి, రవీంద్రబాబు హాజరు కాగా, జనసేన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, బిజెపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు.

తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు నిర్వహించి, రక్తహీనత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని, తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో పోషకాహార స్థితిపై దృష్టి సారించి, లోపాన్ని పరిష్కరించడానికి లిరాష్ట్రీయ పోషణ్ అభియాన్‌లి కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించు కుంటున్నట్లు చెప్పారు. ప్రధానంగా రక్తహీనతపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రక్త హీనతతో మహిళల్లో, గర్భిణీల్లో పుట్టిన బిడ్డల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా చూడాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.శిశువుకు ఆరు నెలల సమయంలో తల్లిపాలుతో పాటు పోషకాహారం అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం బాలామృతం అందిస్తుందని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు గొందు సీతారామ్ మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవాలను సెప్టెంబర్ మాసంలోనే కాకుండా అన్ని మాసాల్లో నిర్వహించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ రజని, మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, సీడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో ఐఎండీ, తుఫాను కేంద్రం సేవలు ఎనలేనివి

తుఫాను హెచ్చరికల కేంద్రం స్వర్ణోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రమాదాల నివారణలో ప్రజలను అప్రమత్తం చేయటంతో భారత వాతావరణ పరిశోధన కేంద్రం, తుఫాను హెచ్చరికల కేంద్రం సేవలు ఎనలేనివని వాటి సహాయంతో ఎన్నో విపత్తులను ఎదుర్కోగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం తుఫాను హెచ్చరికల కేంద్రం ఏర్పడి 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఏయూలోని వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో భాగస్వామ్యమైన ఆయన సభను ఉద్దేశించి మాట్లాడారు. ఐఎండీ మన దేశానికి ఏనలేని సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. హరప్పా మొహంజదారో నాగరికతలో చేపట్టిన నిర్మాణాలు.. అప్పటి వాతావరణ పరిస్థితులు తగినట్టుగా ఉన్నాయని, వాటిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత పరిస్థి తులను ఎదుర్కోవటంలో అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. సాంకేతిక సహాయాన్ని మరింత పెంపొందించుకోవటం ద్వారా భవిష్యత్తులో సంభవించే ప్రమాదాలను నివారించాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తక్కువ కాలంలో సంభవించే ప్రమాదాలను నివారించలేము గానీ భవిష్యత్తు కాలంలో జరగబోయే నష్టాలను నివారించగలమని పేర్కొన్నారు. జరగబోయే ప్రమాదాలను ముందుగానే ఊహించి ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయటంలో తుఫాను హెచ్చరికల కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని కితాబిచ్చారు. అయితే మరింత సాంకేతికతను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల బుడమేరు ఘటన మనందరికీ తెలిసిందే అక్కడ జరిగిన ఆక్రమణలు, ఇతర పరిణామాలు ఊహించని నష్టాన్ని కలిగించాయి. అలాగే విశాఖపట్టణం పరిధిలో కూడా సుమారు 14 వేల ఇళ్లు కొండవాలు ప్రాంతాల్లో ఉన్నాయని వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాల్సి ఉందని అన్నారు.

75వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డు పెద గంట్యాడ ఆరోగ్య కేంద్రం వద్ద 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు విచ్చేసి కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని వివరించారు. గాజువాక నియోజక వర్గ నోడల్ అధికారి పద్మావతి, గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి, పెదగంట్యాడ తహసీల్దార్ రామారావు పాల్గొని ఈ వంద రోజులలో ఈ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు, 64వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస రావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, ప్రసాదుల శ్రీనివాస్, కోన తాతారావు, గడశాల అప్పారావు , నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, శ్రీముసిరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాపులుప్పాడలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి మండలంలో కాపులుప్పాడ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభించారు. రైతులను సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యమంలో జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి, భీమిలి ఏడీఏ బి.విజయ ప్రసాద్, డిఆర్‌సి ఏడిఏ సుబ్రహ్మన్యం, డిపిఎం మోహనరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులు అందర్నీ తీసుకుని వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వరి క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్శనలో వరి పొలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ఎరువుల యాజమాన్యం పురుగుమందుల పిచికారిపై వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి.శివకోమలి, రైతు సేవ కేంద్రం సిబ్బంది హరీష్, రమేష్, మజ్జీపేట సర్పంచ్ సూరినాయుడు, గ్రామ పెద్దలు వెంకటరావు కృష్ణమూర్తి, సింగనబంద సర్పంచ్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాలు జరిగాయని తెలుగు శక్తి ఆందోళన

విశాలాంధ్ర- విశాఖపట్నం : మహా విశాఖ నగరంలోని సుందరీ కరణ బాధ్యతలను చేపడుతున్న ఉద్యానవన విభాగంలో అక్రమాలలో దోషులు ఎవరో తేల్చి.. వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. చ ఈ నేపథ్యంలోనే జీవీఎంసీ కి ప్రజలు కట్టిన పన్నులు దుర్వినియోగం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు కట్టిన పన్నులకు న్యాయం జరగాలంటే నగర అభివృద్ధికి / సుందరీకరణకు పూర్తిస్థాయిలో నిజాయితీగా పాటుపడే వారికే జీవీఎంసీ చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ప్రజల సొమ్ము అర కొర పనులు చేసే వారికి చేరుతోందన్నారు. అందుకే జీవీఎంసీ పట్టణ సుందరీకరణ విభాగంలో టెండర్ల అవక తవకల పై విచారణ పూర్తి చేసి ఆ సొమ్మును రికవరీ చేసే వరకు.. ప్రజలు ఎవరూ పన్నులు చెల్లించవద్దని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళవారం ఉదయం జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని ఆమె చాంబర్లో కలుసుకున్నారు. ఇదే సందర్భంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ని కూడా రామ్ కలుసుకున్నారు. హార్టికల్చర్ విభాగంలో టెండర్ ప్రక్రియలోనే మోసం దాగి ఉందన్నారు. . మొత్తం ఈ ప్రక్రియలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు భార్యలుగా ఉన్న ఆ ఇద్దరు మహిళలు, వారి సంతకలను ఫోర్జరీ చేసిన భర్తలు, బాధ్యత రహితంగా వ్యవహరించిన డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకువెళతానని అన్నారు.

జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్‌గా శివప్రసాద్ రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీలో బదిలీల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఎస్ ఈ లు, ఈ ఈలు బదిలీలు జరగగా, మంగళవారం రాష్ట్రంలో ఆరుగురికి సీఈలుగా పదోన్నతి కల్పించి వివిధ చోట్ల పోస్టింగులు ఇచ్చారు. జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్‌గా పి.శివ ప్రసాద్ రాజును నియమించారు. ప్రస్తుతం ఏపీ సిఆర్‌డిఏలో ఎస్ఈగా పనిచేస్తున్న శివప్రసాద్ రాజుకు పదోన్నతి కల్పించి జీవీఎంసీలో సీఈగా పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం జీవీఎంసీ కి ఇన్చార్జ్ సీఈగా పనిచేస్తున్న ఎం.వినయ్ కుమార్‌కు రెగ్యులర్ సీఈగా పదోన్నతి కల్పించి ఏపీ యూఎఫ్ఐడిసీలో పోస్టింగ్ ఇచ్చారు. జీవీఎంసీలో ఎస్ఈగా పనిచేస్తున్న కే.వేణుగోపాల్‌కు పదోన్నతి కల్పించి ఏపీ టిడ్కో సీఈగా నియమించారు.

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బదిలీలు...

జీవీఎంసీలో పనిచేస్తున్న పలువురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను వివిధ చోట్ల బదిలీ చేయగా, వారి స్థానంలో మరి కొంతమందిని జీవీఎంసీకి నియమించారు. జీవీఎంసీలో డిఈఈలుగా పనిచేస్తున్న కే.ఏడుకొండలు విజయనగరం పబ్లిక్ వర్క్స్ క్వాలిటీ కంట్రోల్‌కు బదిలీ చేయగా, ఎం.శ్రీనివాస్‌ను జీవీఎంసీ నుండి విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. పి ఎస్ వి వి ప్రసాద్ ను జీవీఎంసీ నుండి విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కు, ఎస్ అప్పారావును విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జీవీఎంసీ కి, ఎన్ వి ఎస్ ప్రసాద్ జీవీఎంసీ నుండి అనకాపల్లి డి పి హెచ్ ఈ ఓ బదిలీ చేశారు. డి శ్రీహరిని జీవీఎంసీ నుండి శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కు, ఆర్ మురళీకృష్ణను పార్వతిపురం మున్సిపాలిటీకి, సి హెచ్ ఆర్ కామేశ్వరరావును నర్సీపట్నంకు, పి శ్రీరామ్మూర్తిని శ్రీకాకుళం టిడ్కో కు, విజయనగరం పీహెచ్ క్వాలిటీ కంట్రోల్ నుండి కే పద్మావతి ని జీవీఎంసీ కి బదిలీ చేశారు. కే శ్రీరామ్ మూర్తిని టిడ్కో నుండి జీవీఎంసీ కి , బివి ప్రసాద్ జివిఎంసి నుండి సాలూరు కు, కె.వి గోపాలకృష్ణ పబ్లిక్ వర్క్స్ నుండి జీవీఎంసీ కి బదిలీ అయ్యారు. కె.వి మాధవరావు జీవీఎంసీ నుండి ఎలమంచిలికి, జి.శ్రీనివాసరాజును పార్వతీపురం కు బదిలీ చేశారు. టీ.మణికుమార్‌ను విజయనగరానికి, జిఎస్ఎన్ నరసింహారావు పార్వతీపురం నుండి జీవీఎంసీ కి బదిలీ చేశారు. ఎన్ వి వి ఎస్ నారాయణ నర్సీపట్నం నుండి జీవీఎంసీకి, కే వీరయ్య ఎలమంచిలి నుండి జీవీఎంసీకి, వి సుబ్బారావు విజయనగరం నుంచి జీవీఎంసీ కి, ఎల్ వి వి ఎస్ పి కుమార్, విజయనగరం నుంచి జివిఎంసికి , జీ శ్రీరామ్ మూర్తి సాలూరు నుండి జీవీఎంసీ కి, డి శ్రీనివాసరావు టిడ్కో పాలకొల్లు నుండి జీవీఎంసీ కి, జి సునీల్ కుమార్ బొబ్బిలి నుండి జీవీఎంసీ కి బదిలీపై వచ్చారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బదిలీలు...

జీవీఎంసీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న వారిని వివిధ చోట్లకు బదిలీ చేయగా, వారి స్థానంలో వివిధ ప్రాంతాల నుండి జీవీఎంసీ కి ఏఈలుగా బదిలీ చేశారు. సిహెచ్ స్రవంతి , రవికుమార్ ఎస్. సిహెచ్ పార్వతిని విజయనగరంకు బదిలీ చేయగా, కె రాధికను శ్రీకాకుళం కు బదిలీ చేశారు. ఎం అన్న%శీ% నాయుడు ను శ్రీకాకుళం నుండి జీవీఎంసీ కి నియమించారు. ఎం నీరజను ఎలమంచిలికి, ఎం సత్యనారాయణ సాలూరు కు, కే అప్పారావును పార్వతీపురం కు , డి వెంకట్రావును ఆమదాలవలసకు, పి గణేష్ ను నర్సీపట్నంకు, వై అప్పాజీని ఏడి సీ ఎల్ విజయవాడకు, ఏపీఎస్ జాన్సన్ ఆమదాలవలసకు బదిలీ చేయగా, ఆముదాలవలస నుండి కే అప్పలనాయుడు ను జీవీఎంసీ కి, జి ఆనంద్ ను పార్వతిపురం నుండి జీవీఎంసీ కి , కే శ్రీనివాసులు విజయనగరం నుండి జీవీఎంసీ కి నియమించారు.